క్లుప్తంగా

12న కేస్లాపూర్‌లో హీరాసుక్క జయంతి

ఇంద్రవెల్లి: ఈనెల 12న ఆదివారం మండలంలోని కేస్లాపూర్ నాగోబా దర్బార్‌హాల్‌లో గోండి ధర్మగురు హీరాసుక్క జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆదివాసీ పురోహిత్ ప్రధాన్ సమాజ్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి తోడసం సాగర్ తెలిపారు. ఆదివాసీ ప్రధాన్ సమాజ్, ఆదివాసీ పెద్దలు, నాయకులు విజయవంతం చేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరడిగొండ: నేరడిగొండ 33కేవీ విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ నాగేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు నేరడిగొండ, కుంటాల, వాగ్దారి, కొర్టికల్, వాంకిడి ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుందన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ధన్నూర్‌లో మలేరియా అధికారుల పర్యటన

బోథ్: మండలంలోని ధన్నూర్ గ్రామంలో బుధవారం రాత్రి జిల్లా మలేరియా అధికారులు గ్రామస్తులకు ఫైలేరియా టెస్టులు నిర్వహించారు. రాత్రి 8.30ల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు ఫైలేరియా టెస్టు స్లయిడ్స్‌ను సేకరించారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి శ్రీకాంత్, సొనాల పీహెచ్‌సీ వైద్యాధికారి నవీన్ రెడ్డి, స్వామి, అనిల్, రాజు, మనోహర్, లింగారెడ్డి, ప్రేమ్, గోవర్ధన్, స్వప్న, కవిత, సవిత, కృష్ణవేణి, సుజాత పాల్గొన్నారు.

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



కరపత్రాలు అందజేస్తున్న బ్యాంకు మేనేజర్

బేల: బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు (బేల శాఖ) మేనేజర్ గోపి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తాలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో రుణమేళా నిర్వహించారు. రుణాల కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బంగారు అభరణాలు, గృహ, మార్టిగేజ్, రైతు నేస్తం, వాహనాలు, దేశ, విదేశీ రుణాల గురించి వివరించారు. చప్రాల బ్యాంకు మేనేజర్ తరుణ్‌కుమార్, ఫీల్డ్ ఆఫీసర్లు సయ్యద్ రహీం, హరీష్, అకౌంటెంట్ లోహ రాజు, క్యాషియర్ రాంబాబు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

సుకన్య సమృద్ధి యోజనపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఉట్నూర్‌రూరల్: ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా ఈనెల 9, 10 తేదీల్లో తపాలా శాఖ ప్రత్యేక మేళాలు నిర్వహిస్తున్నట్లు ఐపీ సుజిత్ తెలిపారు. గురువారం గ్రామీణ ప్రాంతాల్లో తిరుగుతూ.. సుకన్య సమృద్ధి యోజన పథకాల గురించి వివరించారు. ఆయన మాట్లాడుతూ.. పిల్లల పేరిట చేసిన పొదుపు భవిష్యత్‌లో చదువు, పెళ్లిళ్లకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఏపీఎం హరీశ్, ఎంవో రమేశ్, బీపీఎం సాజిద్, నర్సింగ్‌రావు, రాందాస్ పాల్గొన్నారు.

నగదు రహిత లావాదేవీలకు క్యాష్‌బ్యాక్ అమలు

కైలాస్‌నగర్: వీధి వ్యాపారులు నగదు రహిత లావాదేవీలు చేస్తే క్యాష్‌బ్యాక్ పొందవచ్చని మెప్మా డీఎంసీ శ్రీనివాస్ సూచించారు. ఆదిలాబాద్ పట్టణంలోని వీధి వ్యాపారులకు గురువారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పించారు. పేమెంట్ అగ్రిగేటర్స్ ఫోన్ పే, భారత్ పే, పేటీఎం వారి సహకారంతో క్యూ ఆర్ కోడ్ డిజిటల్ లావాదేవీలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏడీఎంసీ వెంకటమ్మ, టీఎంసీ భాగ్యలక్ష్మి, సీవో గంగన్న, పన్నాలాల్, పండరీ, సునీత పాల్గొన్నారు.

లక్కీడ్రా వాయిదా

నార్నూర్: మైనార్టీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారిని లక్కీడ్రా పద్ధతిలో ఎంపిక చేసే కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు ఎంపీడీవో కావల రమేశ్ తెలిపారు. మండలానికి మూడు యూనిట్లు మంజూరు కావడంతో లక్కీడ్రాను వాయిదా వేయాలని మైనార్టీలు ఆందోళనకు దిగారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. తదుపరి తేదీని త్వరలోనే ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కనక మోతుబాయి, సహకార సంఘం చైర్మన్ ఆడే సురేశ్, అబేదా ఖానం, సర్పంచ్ బానోత్ గజానంద్ నాయక్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

గుప్పుమంటున్న గుడుంబా

- పెరిగిన మద్యం ధరలతో మళ్లీ తయారీ
- 'మామూలు'గా తీసుకుంటున్న ఎక్సైజ్ అధికారులు



మండల కేంద్రంలోని వడ్డెర కాలనీ

గుడిహత్నూర్: మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో గత కొన్ని నెలలుగా గుడుంబా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఇక్కడే కాకుండా పీహెచ్‌సీ వెనుక రవీంద్రనగర్‌లో సైతం గుడుంబా విక్రయిస్తున్నారు. దీంతో ఆయా కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిరుపేద కూలీలే టార్గెట్‌గా మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో గుప్‌చుప్‌గా గుడుంబా కార్యకలాపాలు సాగుతున్నాయి. ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యంతో గుడుంబా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరసిల్లుతోంది. విషపూరితమైన ఎరువులతో తయారు చేసిన గుడుంబా తాగి గతంలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. ఎన్నో కుటుంబాలు వీధిన పడ్డాయి. కొందరూ మత్తుకు బానిసై జీవారి జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా.. ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో ఉంటున్నారని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

గుడుంబా వైపు మొగ్గు..

రాష్ట్ర ప్రభుత్వం మద్యం ధరలను విపరీతంగా పెంచడంతో మద్యం ప్రియులకు ఇది మింగుడు పడడం లేదు. నిత్యం కూలీ చేసి సంపాదించే వారికి ప్రభుత్వ మద్యం కొనుగోలు చేసే స్తోమత లేకుండా పోయింది. దీంతో చౌకగా దొరికే గుడుంబా వైపు మళ్లుతున్నారు. ఇదే అవకాశంగా గుడుంబా వ్యాపారాన్ని తండాల నుంచి మండల కేంద్రాలకు విస్తరించింది. యువత సైతం దీనికి బానిసవుతున్నారు. పచ్చని కాపురాల్లో గుడుంబా చిచ్చుపెడుతోంది. తాగుబోతుల గొడవలు, తగాదాలతో ఆయా కాలనీల్లో కుటుంబాలు భయాందోళన చెందుతున్నాయి.

రూపుమాపడంలో ఆబ్కారీశాఖ విఫలం..

విచ్చల విడిగా గుడుంబా విక్రయాలు కొనసాగుతున్నా.. సంబంధిత ఎక్సైజ్‌శాఖ నిమ్మకు నీరెత్తనట్లు ప్రవర్తిస్తుండంతో పలు అనుమానాలకు తావిస్తోంది. మామూళ్లు తీసుకోవడం వల్లే గుడుంబాను నివారించే చర్యలు తీసుకోవడం లేదని స్థానిక వడ్డెర కాలనీ మహిళలు ఆరోపిస్తున్నారు. గత పదేళ్ల క్రితం ఇదే పరిస్థితి నెలకొనడంతో స్థానిక పోలీసుల సహకారంతో పూర్తిగా కట్టడి చేశామని తెలిపారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి గుడుంబా వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బానిస అవుతున్నారు



గుడుంబా అమ్మకాలతో మా కుటుంబాలు నాశనం అవుతున్నాయి. యువకులు గుడుంబాకు బానిస అవుతున్నారు. తక్కువ రేటుకు దొర్కుతుందని ఇక్కడికి వచ్చి ఎక్కువ తాగుతున్నారు. మా ఇంటి దీపాలు ఆరక ముందే అధికారులు గుడుంబాను బంద్ చేయాలి.

– లక్ష్మి, వడ్డెర కాలనీ, గుడిహత్నూర్

పట్టించుకోవడం లేదు



మండలంలో అన్ని గ్రామాల్లో గుడుంబా, బెల్ట్‌షాపులు గల్లీ గల్లీకి దర్శనమిస్తున్నాయి. యువకులు గుడుంబా తాగి బానిస అవుతున్నారు. తక్కువ వయస్సులోనే ప్రాణాలు కోల్పోయి కుటుంబాలను తీరని దుఃఖంలో నెట్టుతున్నారు. అధికారులను విన్నవించినా.. పట్టించుకోవడం లేదు.

– అబ్దుల్ వసీంఖాన్, గుడిహత్నూర్

అటెన్షన్ ప్లీజ్.. శిథిలావస్థలో భవనం



తాంసి: మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం నిర్మించిన భవనం శిథిలావస్థకు చేరింది. భవనం పలు చోట్ల పెచ్చులూడటంతో పగుళ్లు తేలి ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులు భయాందోళనకు చెందుతున్నారు. అధికారులు స్పందించి శిథిలావస్థకు చేరిన భవనాన్ని తొలగించాలని కోరుతున్నారు.

- సంబంధిత అధికారి: ప్రభాకర్ పాఠశాల హెచ్‌ఎం, ఫోన్: 94405 48299

'పేదల సంక్షేమమే బీజేపీ ధ్యేయం'



గిరిజనులతో మాట్లాడుతున్న సాకటి దశరథ్

బజార్‌హత్నూర్: పేదల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయమని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ అన్నారు. గురువారం మండలంలోని మోహద గ్రామంలో పర్యటించి, ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కేంద్ర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్రం నిధులు మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం ఆనిధులను మళ్లీస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బత్తిని సుధాకర్ యాదవ్, వైస్ ఎంపీపీ పోరెడ్డి శ్రీనివాస్, సర్పంచ్ మడవి ప్రకాష్, నారడి లింగన్న, చట్ల వినిల్, పెరుగు సంతోష్, జంగు, ఆడే సంతోష్ పాల్గొన్నారు.

నేటి నుంచి బీజేపీ గ్రామసభలు

బోథ్: మండలంలోని గ్రామ పంచాయతీల్లో శక్తి కేంద్రాల పరిధిలో శుక్రవారం నుంచి 25వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించనున్నట్లు బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి సాకటి దశరథ్, మండల కన్వీనర్ సుభాష్ సూర్య తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ.. ప్రతీ ఇంటికీ పార్టీ గుర్తును చేరుస్తామన్నారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి సాకటి దశరథ్, ప్రధాన కార్యదర్శి తుకారాం, కృష్ణ, అశోక్ రెడ్డి, బడాల శ్రీకాంత్ రెడ్డి, రాజన్న, బోరె రవీందర్‌లు పాల్గొన్నారు.

'ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం'



సమస్యలు అడిగి తెలుసుకుంటున్న సుహాసినిరెడ్డి

ఆదిలాబాద్: ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే జోగు రామన్న విఫలమయ్యారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసినిరెడ్డి అన్నారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కేఆర్‌కే కాలనీలో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో కనీస సౌకర్యాలను కల్పించలేదని ఆరోపించారు. సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేను ఎన్నిసార్లు కలిసినా.. ఫలితం లేకుండా పోయిందన్నారు. అనంతరం పట్టణంలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని, తాగునీటి సమస్య తీర్చాలని, పశువధశాలను తరలించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కొత్తపల్లి సంతోష్, కిరణ్, రామ్ పాల్గొన్నారు.

రమాబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

ఆదిలాబాద్‌రూరల్: రమాబాయి అంబేద్కర్‌ను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసినిరెడ్డి అన్నారు. గురువారం ఆదిలాబాద్ పట్టణంలోని కేఆర్‌కే కాలనీలో రమాబాయి అంబేద్కర్ మహిళ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినా జయంతి వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

బజార్‌హత్నూర్: మండలంలోని కిన్నెరపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో రూ.7లక్షల జెడ్పీ నిధులతో ప్రహరీ నిర్మాణానికి గురువారం జెడ్పీటీసీ మల్లేపూల నర్సయ్య భూమిపూజ చేశారు. అనంతరం గ్రామంలో రూ.5 లక్షల ఎన్ఆర్‌ఈజీఎస్ నిధులతో సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నగురే కేశవ్, కానాసింగ్, సచిన్, ప్రధానోపాధ్యాయుడు కాంబ్లే విజయ్, అప్పారావ్, రాజు, మాధవ్, అంకుష్, తుకారాం పాల్గొన్నారు.

సైనికుడికి ఘన స్వాగతం



స్వాగతం పలుకుతున్న బోథ్ వాసులు

బోథ్: మండల కేంద్రానికి చెందిన తడ్క పోశెట్టి సైనికుడిగా 22 సంవత్సరాలు విధులు నిర్వహించిన అనంతరం ఉద్యోగ విరమణ పొంది గురువారం బోథ్‌కు వచ్చిన సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. జై జవాన్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో తెలంగాణ అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్, సర్పంచ్ సురేందర్ యాదవ్, కట్ట భూమేష్, తూము సూర్యం, తదితరులు పాల్గొన్నారు.

'ఏజెన్సీ దళితులను ఆదుకోవాలి'



నినాదాలు చేస్తున్న నాయకులు

నార్నూర్: ఏజెన్సీ దళితులను ప్రభుత్వం ఆదుకోవాలని నేతకాని మహార్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాడి నర్సయ్య డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో నిర్వహించిన నేతకాని మహార్ సంఘం సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దళితులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు హక్కుపత్రాలు అందించాలన్నారు. మహార్ కుల ధ్రువీకరణ పత్రాలు ఆర్డీవో ద్వారా కాకుండా తహసీల్దార్ ద్వారా ఇవ్వాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులతో సమాన హక్కులు కల్పించాలని, దళితబంధు పథకాన్ని అర్హులందరికీ అందించేలా చూడాలన్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి పాటిల్ రామారావు, జిల్లా అధ్యక్షుడు కాంబ్లే భీంరావు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ జిల్లా సభ్యులు భూమన్న, ఏరికార్ యశ్వంత్ రావ్, కాంబ్లే సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగు సద్వినియోగం చేసుకోవాలి



బోథ్ కంటివెలుగు ప్రారంభిస్తున్న సర్పంచ్

ఉట్నూర్‌రూరల్: కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు కోరారు. గురువారం మండలంలోని ఎంద గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని వైస్‌ఎంపీపీ బాలాజీతో కలిసి సందర్శించారు. కార్యక్రమంలో వైద్యులు సందీప్‌కుమార్, మెడికల్ అధికారి ప్రవీణ్, సూపర్‌వైజర్ కృప, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బోథ్: మండలంలోని మర్లపెల్లిలో కంటివెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ దేవేందర్ గురువారం ప్రారంభించారు. ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు నవీన్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

161 మందికి కంటి పరీక్షలు

నేరడిగొండ: మండలంలోని రోల్‌మమడ గ్రామంలో గురువారం 161 మందికి కంటి పరీక్షలు చేశారు. కంటి వైద్యాధికారి స్వప్న మాట్లాడుతూ.. కంటి సమస్యలు ఉన్న ప్రతిఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అవసరమైన వారికి కళ్లద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వైద్య సిబ్బంది రాంనరేష్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

నియామకం

అసిస్టెంట్ లీగల్ న్యాయ సలహాదారుడిగా ఉమేష్



ఉమేష్

తాంసి: జిల్లా కోర్టులో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ న్యాయ సలహాదారుడిగా తాంసి గ్రామానికి చెందిన న్యాయవాది డి.ఉమేష్ నియమితులయ్యారు. అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా గురువారం జిల్లా కేంద్రంలో పదవి బాధ్యతలు చేపట్టారు. తాంసి సర్పంచ్ కృష్ణ, గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

మున్సిపల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా ఖలీలుద్దీన్



ఖలీలుద్దీన్

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ మున్సిపల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా మహ్మద్ ఖలీలుద్దీన్ నియమాకమయ్యారు. హైదరాబాద్ హెచ్‌ఎండీఏలో అసిస్టెంట్ డైరెక్టరేట్ ఆఫ్ టౌన్ ప్లానింగ్ (ఏడీటీపీ)గా పనిచేస్తున్న ఆయన పదోన్నతిపై ఆదిలాబాద్ మున్సిపల్‌కు బదిలీ అయ్యారు. ఈమేరకు గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కమిషనర్ శైలజను కలిసి తన కుమారుడి వివాహ ఆహ్వాన పత్రిక అందజేశారు.

నిజాయతీ చాటుకున్న ఆర్టీసీ డ్రైవర్లు



బ్యాగు అందజేస్తున్న ఎస్‌ఎం స్వామి, డ్రైవర్ రాజేశ్వర్

ఆదిలాబాద్: ఆదిలాబాద్ ఆర్టీసీ డిపోకు చెందిన డ్రైవర్లు నిజాయతీ చాటుకున్నారు. ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్‌కు గురువారం ఉదయం 10 గంటలకు బయలుదేరిన బస్సులో సాయికుమార్ అనే ప్రయాణికుడు బ్యాగ్‌ను బస్సులో పెట్టి పొరపాటున వేరే బస్సు ఎక్కాడు. బస్సులో బ్యాగును గమనించిన ఆదిలాబాద్ డిపోకు చెందిన డ్రైవర్ రాజేశ్వర్ బ్యాగును సికింద్రాబాద్ ఎంజీబీఎస్ స్టేషన్ మేనేజర్ స్వామికి అప్పగించారు. దీంతో ఎంజీబీఎస్ మేనేజర్‌ను సంప్రదించగా సాయి కుమార్ ఎంజీబీఎస్‌లో తన బ్యాగును తీసుకున్నారు. అదే విధంగా ఆదిలాబాద్ బస్టాండ్‌లో డిపోకి చెందిన డ్రైవర్ చంద్రయ్యకు సెల్‌ఫోన్ దొరకడంతో హైదరాబాద్‌కు చెందిన ఇంతియాజ్ అర్షద్ అనే ప్రయాణికుడు ఫోన్ కోసం గాలిస్తుండగా వివరాలను తెలుసుకొని, స్టేషన్ మేనేజర్ రాములు సమక్షంలో అందజేశారు. వీరిని ఆర్టీసీ ఆర్‌ఎం జానీరెడ్డి, డీఎం కల్పన అభినందించారు.

గర్భిణులకు పౌష్టికాహారం అందించాలి



మాట్లాడుతున్న సూపర్‌వైజర్ ముంతాజ్

తాంసి: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణులకు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని భీంపూర్ సూపర్‌వైజర్ ముంతాజ్ అన్నారు. గురువారం భీంపూర్ మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఐఎల్‌ఏ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులకు వయస్సుతో పాటు అదనపు ఆహారాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీల జిల్లా అధ్యక్షురాలు వెంకటమ్మ, అంగన్‌వాడీ టీచర్లు నజీమా, మీరాబాయ్, లక్ష్మీ, రాధ పాల్గొన్నారు.

పోషకాహార లోపం ఉన్నవారిని గుర్తించాలి

నేరడిగొండ: పోషకాహార లోపం ఉన్న వారిని గుర్తించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుల అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. బలహీనమైన నవజాత శిశువుల సంరక్షణ, అదనపు ఆహారం సరైన సమయానికి మొదలుపెట్టే కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు అనారోగ్యం ఉంటే వారికి ఆహారం ఎలా అందించాలనే అంశాలపై శిక్షణ ఇచ్చారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి



క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న బలరాంజాదవ్

నేరడిగొండ: చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని తెలంగాణ రాష్ట్ర లెక్చరర్ల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ అన్నారు. మండలంలోని పెద్ద బుగ్గారంలో గురువారం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులకు కొదువ లేదని, వారి ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, సర్పంచ్ జాదవ్ రేనబాయి, ఉపసర్పంచ్ రాథోడ్ రేనుకబాయి, జాదవ్ వసంత్, కారోబారి రామ్‌దాస్, జాదవ్ రూప్‌సింగ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నైపుణ్యత పెంపొందించుకోవాలి

ఇచ్చోడ: యువత క్రీడల్లో నైపుణ్యత పెంపొందించుకోవాలని ఎంఈవో రాథోడ్ ఉదయ్‌రావు అన్నారు. ఇచ్చోడ జిల్లా పరిషత్ పాఠశాల వార్షికోత్సవ సందర్భంగా గురువారం పాఠశాల్లో వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. ప్రతీ విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం రమణరెడ్డి, పీఈటీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దహెగాంలో క్రికెట్ పోటీలు

బేల: మండలంలోని దహెగాం గ్రామంలో గురువారం తిరంగ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం క్రికెట్ పోటీలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్ ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఠాక్రే గంభీర్, సతీష్ పవార్, వరాడే విఠల్, సాదిక్, ప్రమోద్‌రెడ్డి, ఇంద్రశేఖర్, గోడం సునీల్ పాల్గొన్నారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు



ముస్తాబైన ఆలయం

తలమడుగు: మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో నేటి నుంచి 12వ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు కల్లెం తిరుపతిరెడ్డి తెలిపారు. ఆలయానికి రంగులు వేసి ముస్తాబు చేశారు. 10వ తేదీన ఉదయం ఆరాధన, పూణ్యాహచనం, రక్షబంధనం, అగ్ని ప్రతిష్ఠ, తీర్థప్రసాద గోష్ఠ, 11న అభిషేకం, నవగ్రహ హోమం, విష్ణు పారాయణం, సామూహిక కుంకుమార్చన, 12న మహా పూర్ణాహుతి, కల్యాణం, రథోత్సవం, ధ్వజారోహణం, అన్నదానం, ఏకాంతసేవ నిర్వహించనున్నట్లు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

ఆలయ వార్షికోత్సవం

బజార్‌హత్నూర్: మండలంలోని వర్తమన్నూర్ గ్రామంలో రాజరాజేశ్వర ఆలయం 9వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కుర్వే నారమ్మ, కుర్మే లక్ష్మణ్, అల్లం రాజు, గణపతి, సోము సురేష్, బొంగురాల నాగోరావ్, కొప్పుల చిన్నయ్య, శ్రీనివాస్, రాజేందర్ పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

తలమడుగు: మండలంలోని లింగి గ్రామంలో సాయి వృద్ధాశ్రమంలో ఆదిలాబాద్ స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి గురువారం అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ సేవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై గణపతి, దేవిదాస్, అమిన్, తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీని కలిసిన ఆదివాసీ నాయకులు

ఉట్నూర్‌రూరల్: ఇటీవల ఉట్నూర్ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నగేందర్‌ను గురువారం ఎంపీపీ పంద్ర జైవంత్‌రావుతో పాటు ఆదివాసీ నాయకులు, సర్పంచ్‌లు జాకు, పంద్రమానిక్‌రావు, కొద్దు, జుగాదిరావు, మాణిక్‌రావు, సోనేరవు, రాజేశ్వర్, తులసీరామ్, నారాయణ్, బాదిరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

కలెక్టర్‌ను కలిసిన ఎంఎస్‌ఎస్ నాయకులు

కైలాస్‌నగర్: జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రాహుల్‌రాజ్‌ను గురువారం మాదిగ సంక్షేమ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో దళితులు సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో చందాల రాజన్న, ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి నాగన్న, మల్యాల మనోజ్‌కుమార్, నక్క రాందాస్, బండారి అశోక్, లింగంపల్లి ప్రసన్న కుమార్, బొజ్జ రాములు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధులు

కైలాస్‌నగర్: ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ రాహుల్‌రాజ్‌ను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ప్రతినిధులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. మండల, జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు అందించాలని వినతిపత్రం అందజేశారు. ఇందులో రమేష్, రాజు, ఎం.ఎ.అన్వర్, ఆంజనేయులు, శంకర్, నరేష్, రాజేశ్వరచారి, వసీం పాల్గొన్నారు.